# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
సోమవారం 19 మే 2025 పేజీలు 8


- గాజులరామారం సర్వే నెం.328 పేరుతో.. సర్వే నెం.329 ప్రభుత్వ భూమిలో పాగా..
- తహశీల్దార్ కార్యాలయం నిర్మాణ దాతకు రుణం తీర్చు కుంటున్న రెవెన్యూ..
- గతంలో 326 పట్టాభూమి పేరుతో 307 ఎస్ఎఫ్‌సి భూమిని కట్టబెట్టిన తహశీల్దార్..
- ఇప్పుడు 328 పట్టా భూమి పేరుతో.. 329 ప్రభుత్వ భూమి 2వేల గజాలు ధారాదత్తం..
- గాజులరామారంలో అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం..
- తమ వద్దనే భూ రికార్డులు ఉన్న రెవెన్యూ యంత్రాంగం..! భూ పరిరక్షణలో విఫలం..
- ప్రభుత్వ బోర్డు పెట్టిన చోటనే.. భూ కబ్జా దారుల బరితెగింపు..
- హెచ్చరిక బోర్డు ఉన్నప్పటికీ గతంలో గదులు నిర్మించిన కబ్జాదారుడు..
- 2017 నుండి మూడుసార్లు కూల్చివేతలు చేపట్టిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ..
- 4వ సారి కంటైనర్ ఏర్పాటు చేసినా..! చర్యలు శూన్యం..! ముడుపులే కారణమా..?
- చెలిమలో నీటిలా ఊరుతున్న..! సర్వే నెంబర్ 328 పట్టాభూమి..

ప్రభుత్వ బోర్డును తొలగించి కంటైనర్ పెట్టింది ఇక్కడే..




# మూడుసార్లు కూల్చారు..!
# నాలుగోసారి వదిలేశారు..!

## రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాపై..! రెవెన్యూ నిర్లక్ష్యం..!

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 18: రెవెన్యూ కనుసన్నల్లోనే ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి.. అత్యంత ఖరీదైన భూములను కబ్జాదారులకు కట్టబెట్టడంలో రెవెన్యూ అధికారులే కీలక పాత్ర పోషిస్తున్నారని స్పష్టమవుతుంది.. తహశీల్దార్ కార్యాలయం కట్టించారనే ఉద్దేశంతో రుణం తీర్చుకుంటున్నారో..! లేక తప్పుడు అధికారుల చేతివాటమో ఏమో..! తెలియదు కానీ ఖరీదైన ప్రభుత్వ భూములను కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు..సంబంధిత వ్యక్తిపై గతంలోనూ, ఓ ఫిర్యాదు విషయంలో జగద్గిరిగుట్ట పోలీసులకు కుత్బుల్లాపూర్ తహశీల్దార్ ఇచ్చిన సమాధానం ఆధారాన్నే..! పరిగణలోకి తీసుకుని ఎన్‌వోసి లేకుండానే జీహెచ్ఎంసి జోనల్ పర్మిషన్ తీసుకున్నాడు.. గాజులరామారం సర్వే నెం.326 పట్టా భూమి పేరుతో 1200 గజాల ఎస్ఎఫ్‌సి 307 భూమిని కబ్జాదారునికి కట్టబెట్టారని సర్వత్రా విమర్శలు వచ్చాయి.. ఇప్పుడు సర్వే నెం.328 పట్టాభూమి పేరుతో, సర్వే నెం.329 ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టాడు.. సంబంధిత కబ్జాదారుడు ఓ బినామి పేరుతో తెరవెనుక నుండి ఈ కథ నడిపిస్తున్నాడని తెలుస్తుంది.. సంబంధిత ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను 2017 వీఆర్వోగా ఉన్న రజనీకాంత్ ఇదే కబ్జాను కూల్చివేయగా.. అదే రజనీకాంత్ ఆర్ఐ హోదాలో 2023-24లో మరో రెండు సార్లు కూల్చివేశారు.. నాల్గవ సారి మాత్రం రూము నిర్మాణానికి బదులు "కంటైనర్" పెట్టినా..! ఈసారి నేటికీ చర్యలు తీసుకోలేదు.. బహుశా రెవెన్యూ అధికారులతో "ఒడంబడిక" కుదిరినట్టు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..



ఏడాదిగా ప్రభుత్వ భూమిలో కంటైనర్‌పై, చర్యలు లేక, పాతుకు పోయిన కబ్జాదారులు..

సర్వే నెంబర్ 329 ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణ మెటీరియల్ వ్యాపారం..






329 ప్రభుత్వ భూమిలో కమర్షియల్ కార్యకలాపాలు..

-2లో

# టిజి-బిపాస్ చట్టం..! అధికారులకు చుట్టం..!



## అక్రమ కట్టడాలపై చర్యల ఊసేలేదు.. టిపిఎస్ ఫోన్‌లు ఎత్తేదే లేదు..

- దుండిగల్ మున్సిపాలిటీలో ఈ "చట్టాలు-గిట్టాలు" జాన్తానై..
- టిపిఎస్ మేడమ్ ఫోన్ ఎత్తరు.. చర్యలు తీసుకోరు..కమిషనర్ నిమిత్తమాత్రుడే..
- చైన్‌మెన్‌లు ఉన్నప్పటికీ..! టిపిఎస్ కంటే రెండింతలు నిర్లక్ష్యం..
- మున్సిపల్ చట్టాన్ని అపహాస్యం చేస్తూ.. అక్రమ కట్టడాలకే ప్రాధాన్యత..
- నిర్మాణం ఏదైనా అక్రమమే.. చర్యలకు దూరంగా.. ముడుపులకు దగ్గరగా..?
- అక్రమ షెడ్లు అయినా, బడా భవన నిర్మాణాలైనా పలుకుబడికే ప్రాధాన్యత..

-3లో

# గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

- హైదరాబాద్ ఓల్డ్ సిటీ గుల్జార్‌హౌజ్‌లో ఘోర అగ్ని ప్రమాదం
- ప్రమాదంలో 17 మంది మృతి పట్ల సీఎం తీవ్ర విచారం
- విచారణకు ఆదేశం, కారణాలపై ఆరా
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన

-4లో



# మూడుసార్లు కూల్చారు..! నాలుగోసారి వదిలేశారు..!




2017లో అదేచోట మొదటి కూల్చేతలు చేపడుతున్న అప్పటి విఆర్వో రజనీకాంత్.. ఫైల్‌ఫోటో



2023లో రెండవ సారి అదే 329 ప్రభుత్వ భూమిలో కూల్చివేతలు.. ఫైల్‌ఫోటో..



2023 లోనే అదేచోట మూడవ సారి అక్రమ నిర్మాణం కూల్చివేతల.. ఫైల్‌ఫోటో..




**అక్రమ నిర్మాణాలు కూల్చివేసి..ఆ తర్వాత ఇలా కంటైనర్‌లతో ఆక్రమణకు వదిలేస్తున్నారు.. అసలు 328 పట్టాభూమి ఖాళీగా లేదని తెలిసిన రెవెన్యూ యంత్రాంగం భేరం కుదుర్చుకుని చర్యలకు దూరంగా అంటున్నారు.. సర్వే నెంబర్ 329 ప్రభుత్వ భూమిలో కొంత డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించారు.. పక్కనే 329 ఖాళీ స్థలం ఇప్పటికీ ఉంది.. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ హెచ్చరిక బోర్డును కూడా పెట్టారు.. అయితే ప్రభుత్వ బోర్డును తొలగించి ఓ వ్యక్తి భారీ షెడ్డును, అక్రమంగా నిర్మించాడు.. పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తా కథనాలకు అప్పటి తహశీల్దార్ సంజీవరావు ఆదేశాలతో, రెవెన్యూ, జీహెచ్ఎంసి ఉమ్మడి చర్యల్లో భాగంగా కూల్చివేశారు.. ఆతర్వాత వ్యక్తి..! తనకు 328 పట్టా భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయంటూ..! సర్వే నెంబర్ 329 ప్రభుత్వ భూమిలో పాగావేశారు.. ఈ వ్యవహారంలో ఓ పేరు మోసిన బిల్డర్ సహకారంతో రంగంలోకి దిగాడు కానీ, అసలు వ్యక్తి బిల్డరేనని, బినామీ పేరుమీద రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.. పలుకుబడి ఉన్న కబ్జాదారులు ప్రభుత్వ భూములు ఎంత సులభంగా కబ్జాచేయొచ్చు అని నిరూపణ అయింది..**

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో సుమారు రూ.50 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జాలో, రెవెన్యూ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు.. ఈ వ్యవహారంలో ఓ పేరు మోసిన బిల్డర్ చేతిలో రెవెన్యూ అధికారులు కీలు బొమ్మలుగా మారారు అనడంలో అతిశయోక్తి కాదు.. ప్రభత్వ బోర్డును తొలగించి.. చట్టవ్యతిరేకంగా కంటైనర్ పెట్టడమే గాక..సమారు 20 గుంటల భూమికి ఫెన్సింగ్ వేసి దర్జాగా ఆక్రమణలో ఉండి ఏడాదిగా అనుభవిస్తుంటే, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు.. పట్టాభూమి పేరుతో, ప్రభుత్వ భూమిని కబ్జాచేసి, తమకు రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని కబ్జాదారుడు చూపించడం ఒక వంతైతే.. గతంలో అదే స్థలంలో మూడుసార్లు కూల్చివేసిన, రెవెన్యూ అధికారులు, ఈసారి (4వ సారి) మౌనం వహించడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది..

"చెలిమ"లో నీటిలా..! "ఊరుతున్న" పట్టా భూమి..!! అంటూ గాజులరామారం సర్వే నెం.328 పట్టాభూమి పత్రాలతో.. 329 ప్రభుత్వ భూమిలో తిష్ట.. తిష్టవేశాడని 2024 జనవరి 24న పెన్ పవర్ దినపత్రికలో శీర్షికతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా నేటికీ చర్యలు శూన్యం.. మరోవైపు సదరు వ్యక్తి సిఎస్ఆర్ నిధులతో తహసీల్దార్ కార్యాలయం నిర్మాణ దాత అయినందున ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులే స్వయంగా కట్టబెడుతున్నారని విమర్శలు లేకపోలేదు..! సర్వే నెం.328 పట్టాభూమి ఉన్నదే ఎ.10.39 గుం.. ఓ వెంచర్ నిర్వాహకులు కొనుగోలు చేసి, ఇప్పటికే అదనంగా 3 ఎకరాలు కబ్జాచేసి మరీ 15 ఎకరాల్లో వెంచర్ పూర్తయింది.. సర్వే నెం.329 ప్రభుత్వ స్థలం సముద్రంలా ఉండగా..! అందులో సర్వే నెం.328 పట్టా భూమి ద్వీపంలా కాకి రెట్టంత ఉంటుంది..!! అసలు 328 భూమి ఏమాత్రం లేదని రికార్డులు చెబుతున్నాయి.. అయినప్పటికీ రీ సర్వేల పేరుతో సర్కారు భూములు కొట్టేసే కేటుగాళ్ళకు రెవెన్యూ తోడై ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..




## పట్టాభూమి పత్రాలతో.. ప్రభుత్వ భూమిలో పాగా..!

ప్రభుత్వ భూమి పక్కన కొద్దిపాటి పట్టాభూమి ఉంటే చాలు.. కోట్ల రూపాయలు మన సొంతం అయినట్లే..! షరతులు మాత్రం వర్తిస్తాయి సుమీ..! గాజులరామారం సర్వే నెం.329 ప్రభుత్వ భూమిలో ఒకరు 10-00 గుం. స్థలం ఆక్రమించి స్క్రాప్ స్టాక్ పెట్టగా..! మరొకరు 20-00 గుం. ఆక్రమణతో కంటైనర్ ఏర్పాటు చేసి గతంలో నర్సరీ.. ఇప్పుడు భవన నిర్మాణ మెటీరియల్ విక్రయాలు జరుపుతూ వ్యాపారం చేస్తున్నారు.. ఇక్కడ హాస్యాస్పద విషయం ఏమిటంటే..! రెండు చోట్ల అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన రెవెన్యూ అధికారులే ఇప్పుడు మౌనం వహించడం వెనుక లక్షల్లో ముడుపులు స్వీకరించినట్లు స్పష్టమవుతుంది.. కార్యాలయం నిర్మాణ దాతకు ఆ మాత్రం సహకరించడం ఉడతభక్తి కాబోలు..

నాలుగవసారి అదే 329 ప్రభుత్వ భూమిలో(ప్రభుత్వ బోర్డు ఉన్న చోట) కంటైనర్ ఏడాది క్రితం.. ఫైల్‌ఫోటో..



## ఆర్ఐ రజనీకాంత్ 2018లో కూల్చివేసిందే..!

గాజులరామారం దేవేందర్ నగర్‌లోని 329 ప్రభుత్వ స్థలంలో 328 పేరుతో కబ్జాలకు పాల్పడుతుండగా.. 2018లోనే ప్రస్తుత ఆర్ఐ, అప్పట్లో విఆర్వోగా ఉన్న రజనీకాంత్ కూల్చివేశారు.. అప్పటి ఫైల్‌ఫోటోలు నేటి పెన్ పవర్ దినపత్రికలో చూడవచ్చు.. ఆతర్వాత ఒక అక్రమ నిర్మాణంతో పాటు, ఓ భారీ షెడ్డును కూడా కూల్చివేశారు.. ప్రస్తుతం కంటైనర్ పెట్టిన స్థలంలో 2023 నవంబర్ 25న కూడా ఆర్ఐ రజనీకాంత్ మూడవ సారి కూల్చివేతలు జరిపారు.. మరి ఆతర్వాత ఏమైంది..? కొత్తగా ఏర్పాటు చేసిన కంటైనర్‌ను మాత్రం ఎందుకు తొలగించడం లేదు..? అధికారులకు ముడుపులు ముట్టాయా..? సుమారు రూ.50 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిపట్ల రెవెన్యూ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఏమంటారో కలెక్టర్ చెప్పాలి..


బౌరంపేట్ సింహపురి కాలని డి-బ్లాక్‌లో అక్రమ నిర్మాణం..


భూధాన్ భూమిలో అక్రమ షెడ్డు నిర్మాణం..

# టిజి-బిపాస్ చట్టం..! అధికారులకు చుట్టం..!

## అక్రమ కట్టడాలపై చర్యల ఊసేలేదు.. టిపిఎస్ ఫోన్‌లు ఎత్తేదే లేదు..

- దుండిగల్ మున్సిపాలిటీలో ఈ "చట్టాలు-గిట్టాలు" జాన్తానై..
- టిపిఎస్ మేడమ్ ఫోన్ ఎత్తరు.. చర్యలు తీసుకోరు..కమిషనర్ నిమిత్తమాత్రుడే..
- చైన్‌మెన్‌లు ఉన్నప్పటికీ..! టిపిఎస్ కంటే రెండింతలు నిర్లక్ష్యం..
- మున్సిపల్ చట్టాన్ని అపహాస్యం చేస్తూ.. అక్రమ కట్టడాలకే ప్రాధాన్యత..
- నిర్మాణం ఏదైనా అక్రమమే.. చర్యలకు దూరంగా.. ముడుపులకు దగ్గరగా..?
- అక్రమ షెడ్లు అయినా, బడా భవన నిర్మాణాలైనా పలుకుబడికే ప్రాధాన్యత..

- దుండిగల్ గ్రామ పరిధిలో మూడు అక్రమ షెడ్లకు మున్సిపల్ అధికారుల సహకారం..
- బౌరంపేట్ సింహపురి కాలనీ డి-బ్లాక్‌లో ఓ ప్రైవేటు పాఠశాల కోసం అక్రమ నిర్మాణం..
- పక్కనే ఉన్న ప్రజాప్రయోజనాల స్థలానికి వెళ్ళేదారిని ఆక్రమించి నిర్మాణం..
- అనుమతులు స్టిల్ట్ ప్లస్ 2, అదనంగా రెండు అంతస్తులు, సెట్‌బ్యాకుల ఆక్రమణ..
- బౌరంపేట్ ఎస్ఆర్‌కే వెంచర్‌లో రెసిడెన్షియల్ అనుమతుల కమర్షియల్ భవనం..
- లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో నారాయణ హైస్కూల్..
- సెట్‌బ్యాకుల్లో వాచ్‌మెన్ రూములు, కూల్చివేయకుండా అధికారులను ప్రసన్నం..
- టిపిఎస్ సంజునా, చైన్‌మెన్, వేణు, రాము దృష్టికి తీసుకెళ్ళినా 'నో యాక్షన్ '..
- టిపిఎస్‌తో పాటు ఫోన్‌లకు స్పందించని ఆ చైన్‌మెన్‌లు..! మేడమ్ ఉత్తర్వులే కాబోలు..

దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, ప్రమాదకర కట్టడాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు..! ప్రజలను ప్రమాదంలో పెడుతూ అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్నారు.. మరోవైపు మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ కూడా పట్టించుకోక పోవడంతో, అధికారులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.. దీనికి తోడు అదనంగా మరో రెండుచోట్ల అదనపు బాధ్యతలు, చెప్పుకోవడానికి సాకులుగా మిగిలాయి.. ఫీల్డ్ సిబ్బంది చైన్‌మెన్‌లు ఉన్నప్పటికీ టౌన్‌ప్లానింగ్ అధికారి కంటే రెండింతలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.. ప్రశ్నించే విలేఖరుల ఫోన్‌లు ఎత్తకూడదని టిపిఎస్ మేడమ్ ఆదేశాలు జారీచేశారో ఏమో బౌరంపేట్ చైన్‌మెన్ వేణు, దుండిగల్ చైన్‌మెన్ రాము, కూడా స్పందించడంలేదు.. బహుదూర్‌పల్లిలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుని అక్రమ నిర్మాణంపై పలుమార్లు వార్తను రాసి, చైన్‌మెన్‌తో పాటు కమిషనర్, టిపిఎస్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. పనులు యధావిధిగా కొనసాగుతున్నాయి.. మరోవైపు అక్రమ నిర్మాణాలపై అప్పుడప్పుడు తీసుకునే మొక్కుబడి చర్యల ఫోటోలు కూడా చైన్‌మెన్‌లు గోప్యంగా ఉంచడం విశేషం.. మల్లంపేట్‌లో ఓ అక్రమ నిర్మాణానికి సంబంధించిన డిమాలిషన్ ఫోటోలు నెల రోజులుగా అడిగినా చైన్‌మెన్ ఇవ్వడంలేదంటే..! టౌన్‌ప్లానింగ్ అధికారి ఏమేరకు శిక్షణ ఇచ్చారో గమనించవచ్చు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 18:**


దుండిగల్ విలేజ్ పరిధిలో అక్రమ షెడ్డు నిర్మాణం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన మున్సిపల్ చట్టం 2019 టిజి-బిపాస్ చట్టాన్ని దుండిగల్ మున్సిపల్ అధికారులు నిర్వీర్యం చేస్తున్నారు.. నిర్మాణాలకు అనుమతులకు అస్సలు పొంతనే ఉండదు.. రెండు అంతస్తులకు పర్మిషన్ తీసుకుని, అదనంగా మరో రెండు మూడు ఫ్లోర్‌లు నిర్మిస్తున్నారు.. సెట్‌బ్యాకుల నిబంధనలు కూడా పాటించకుండా నిర్మిస్తుంటే, టౌన్‌ప్లానింగ్ అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతున్నారు.. దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీ డి-బ్లాక్‌లో ఓ అక్రమ నిర్మాణంపై టిపిఎస్, చైన్‌మెన్ ను వివరణకై నెల రోజులుగా ఫోన్‌లో ప్రయత్నించినా స్పంచడంలేదు.. మెస్సేజ్ పెట్టినా లెక్క చేయడం లేదు.. పార్కింగ్ రెండు అంతస్తులకు పర్మిషన్ ఉందని చెప్పిన చైన్‌మెన్ వేణు, పర్మిషన్ లెటర్ ఇవ్వమని కోరినా గోప్యంగా ఉంచుతున్నారు.. సంబంధిత అక్రమ నిర్మాణంలో అదనంగా రెండు అంతస్తులపై ప్రశ్నించిన నాటి నుండి చైన్‌మెన్, ఫోన్‌లు ఎత్తడం లేదు.. అసలు పర్మిషన్ ఉందా లేదా అనే అనుమానాలను రేకెత్తిస్తుంది.. నిర్మాణం వెనుకవైపు ఖాళీగా ఉన్న ప్రజాప్రయోజనాల స్థలానికి వెళ్ళే 10 ఫీట్ల దారని సదరు నిర్మాణ దారులు ఆక్రమించారు.. అయితే సంబంధిత ఖాళీస్థలాన్ని కూడా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు స్థానికుల ఆరోపణ.. నిర్మాణంలో ఉన్న ఈ అక్రమ నిర్మాణం "కిడ్జ స్కూల్‌కి" అద్దెకు ఇస్తున్నట్లు సమాచారం..

-మిగతా 4లో..

# టిజి-బిపాస్ చట్టం..! అధికారులకు చుట్టం..!



దుండిగల్ మున్సిపల్
దుండిగల్ గ్రామ పరిధిలో..



బహుదూర్‌పల్లి నర్సాపూర్ హైవే 200 ఫీట్ల రోడ్డు ఎఫెక్ట్‌లో అక్రమ నిర్మాణం.. అనుమతుల్లేని మినీ ఫంక్షన్ హాల్..

టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్వాకమే ఆదివారం హైదరాబాద్ పాతబస్తీలో అగ్నిప్రమాదానికి సుమారు 9 మంది మృత్యువాతకు గురయ్యారు.. టిజి-బిపాస్ చట్టాన్ని అనుసరించకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.. గతంలో సికింద్రాబాద్, నగరంలోను పలుచోట్ల అగ్నిప్రమాదాలకు భారీ ప్రాణనష్టం వాటిల్లిన ఘటనలు తెలిసిందే.. దుండిగల్ మున్సిపాలిటీ లోనూ, ప్రమాద ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం లేకపోలేదు.. టిజి-బిపాస్ చట్టంలోని నిబంధనలు, జీవో ఎంఎస్ నెం.168 సెట్‌బ్యాకులు విస్మరిస్తున్నారు.. దుండిగల్ మున్సిపాలిటీ లోని ప్రతి నిర్మాణం ప్రమాదకరమే భవిష్యత్తులో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవిస్తే తప్పించుకునే అవకాశం కూడా ఉండదు.. ఈ విషయాన్ని హెచ్‌ఎండిఏ, లోకల్‌బాడీ అధికారులు గమనించి చర్యలు తీసుకోవాలని, స్థానికులు కోరుతున్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీలో.. అక్రమ షెడ్ల దందా..

దుండిగల్ మున్సిపాలిటీ అక్రమ షెడ్లకు ప్రత్యేక పురపాలిక సంఘం అనడంలో అతిశయోక్తి కాదు.. రెండు ఎకరాల విస్తీర్ణంలో అయినా..! ఐదు వందల గజాల స్థలంలో అయినా సరే, ప్రతి షెడ్డు అక్రమమే.. గతంలో ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డును ఆనుకుని ఓ జేసిబిల వ్యాపారీ భారీషెడ్లను నిర్మిస్తుండగా మొదట్లో చర్యలు తీసుకున్నట్లు ఫోటోషూట్ చర్యలతో భేరం కుదుర్చుకని వదిలేశారు.. ప్రస్తుతం మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా అనుమతుల్లేని అక్రమ షెడ్లే దర్శనమిస్తాయి.. దుండిగల్ గ్రామ పరిధిలోని మూడు అక్రమ షెడ్లపై టిపిఎస్ సంజునా, చైన్‌మెన్ రాము దృష్టికి తీసుకెళ్ళగా..! ఇదిగో చర్యలు తీసుకుంటున్నామని చెప్పి నెలరోజులు గడిచినా చర్యల్లేవు, టిపిఎస్ సమాధానం లేదు.. కుక్కతోకకు గుండ్రాయి కట్టినా వంకర వంకరే అన్న చందంగా టౌన్‌ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి..3 అక్రమ షెడ్డు నిర్మాణాల్లో ఒకటి భూదాన్ భూమిలో నిర్మిస్తున్నారని సమాచారం..

## కాంగ్రెస్ నేత అక్రమ నిర్మాణం.. చర్యలకు భయం..

దుండిగల్ మున్సిపల్ బహుదూర్‌పల్లిలో నర్సాపూర్ ప్రధాన రహదారి 200 ఫీట్ల రోడ్డు ఎఫెక్ట్‌లో ఓ కాంగ్రెస్ నేత ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, మినీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నాడని, కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారిని వివరణ కోరినా..! పత్రికల్లో వార్తలు వచ్చినా నేటికీ చర్యల్లేవు.. గతంలో బీఆర్ఎస్ నేతలకు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలకు సహకరిస్తూ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. మరోవైపు తాజాగా సదరు అక్రమ నిర్మాణం, విద్యుత్ వైర్లకు పక్కనే ప్రమాదకరంగా పనులు చేస్తున్నారు.. 3-4 ఫీట్ దూరంలోనే పనులు చేస్తున్నారు..


బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో నారాయణ హైస్కూల్, సెట్‌బ్యాకులో వాచ్‌మెన్ రూము..

# గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. ఈ దురదృష్టకర సంఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. అగ్నిమాపక, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సహాయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించాలని, బాధితులకు అన్ని విధాలా అండగా నిలవాలని సూచించారు. కొందరు బాధితుల కుటుంబ సభ్యులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి, వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది చూపిన ధైర్యసాహసాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రాణాలకు తెగించి మంటల్లో చిక్కుకున్న సుమారు 40 మందిని వారు సురక్షితంగా కాపాడగలిగారని తెలిపారు. వారి సకాల స్పందన వల్ల మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగామని అన్నారు. ప్రభుత్వం బాధితులందరికీ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## నేడు ఖమ్మంలో తిరంగ్ జెండా ర్యాలీ

**పార్టీలకతీతంగా హాజరుకానున్న జాతీయవాదులు**




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా, భారత్ ఆర్మీ ధైర్యానికి సంఘీభావంగా ఈనెల 19న ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్ర జరగనుంది. ఈ కార్యక్రమానికి పార్టీలకాతీతంగా జాతియవాదులు, దేశాభిమానులు హాజరుకానున్నారు. 19న సోమవారం సాయంత్రం 5గంటలకు ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ నుండి జాతీయవాదుల నేతృత్వం ప్రారంభమయ్యే ర్యాలీ సర్దార్ పటేల్ స్టేడియం వరకు కొనసాగుతుంది. ర్యాలీలో జాతీయ జెండాలని చెబూని.. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ.. భారత్ ఆర్మీకి మద్దతు తెలుపుతూ జాతీయవాదులు ముందుకు సాగనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని తిరంగ్ యాత్ర కమిటీ నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల అయింది. జాతీయవాదులు, సంఘసంస్కర్తలు, మేధావులు, యువకులు పార్టీలకతీతంగా హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడం తో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు పర్యవేక్షించినారు. పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించ బడినవని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

# "ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే

- **ఉగ్రవాదం, మతోన్మాదం ఎప్పటికైనా ప్రమాదమే**
- **సిపిఐ నేత బాగం**




**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ఎన్నికలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఇప్పటికే జాప్యం జరిగిందన్న భావన, అసంతృప్తి ప్రజల్లో పెరుగుతుందని ఆయన అన్నారు. ఖమ్మం 40వ డివిజన్ మహాసభకు అధ్యక్ష వర్గంగా బానాల వీరబాబు, శివచరణ్ లు వ్యవహరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని ప్రజలు మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీకి -అధికారం అప్పగించారన్నారు. అధికార మార్పిడి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ముఖ్యంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ల పెంపు కోసం ప్రజలు ప్రభుత్వం వైపు చూస్తున్నారన్నారు. భూ భారతిని కూడా ఎటువంటి లోపాలకు తావివ్వకుండా నిర్వహించాలన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని హేమంతరావు స్పష్టం చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించి సిపిఐ పూర్తి మద్దతునిస్తుందని అదే సమయంలో మతోన్మాద చర్యలను సైతం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. జమ్ము కశ్మీర్ ఘటన తర్వాత మోడీ ప్రభుత్వం యుద్ధానికి ఎందుకు తెర లేపిందో ఆ తర్వాత ఎందుకు యుద్ధం నుంచి విరమించుకున్నదో అర్థం కావడం లేదని కానీ బిజెపి మాత్రం యుద్ధానికి ఉగ్రవాద చర్యలకు మతం రంగు పూస్తుందని ఆయన తెలిపారు. గతంలో అలీన దేశంగా భారత్ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నదని కానీ ఇప్పుడు ట్రంప్ చేతిలో మోడీ కీలుబొమ్మగా మారి భారత దేశ "అస్థిత్వానికే ప్రమాదం తెచ్చిపెడుతున్నారని హేమంతరావు ఆరోపించారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధానికి సంబంధించి చేసిన వ్యాఖ్యలపై కనీసం ఖండన ఇచ్చే స్థితిలో ఎన్డీఏ ప్రభుత్వం లేదని ఆయన తెలిపారు. భారత్ వ్యతిరేక నిర్ణయాలు -తీసుకుంటున్న ట్రంప్ ముందు సాగిలపడటమంటే భారతదేశ ఆత్మభిమానాన్ని దెబ్బతీయడమేనన్నారు. సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోని అడుగిడిందని శత వసంత సంబురాలను వాడవాడలా - నిర్వహించాలన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ -మౌలానా, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు -జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాస్, పగడాల మల్లేష్, పట్టణ నాయకులు గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, -యాకూబ్, మాలకొండయ్య, మాజీ కౌన్సిలర్ మేకల పుల్లయ్య, వల్లపు వీరన్న, ఆడెపు అశోక్, బానాల భారతమ్మ, బానాల -రాములు, పాకాలపాటి నాగరాజు, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్ కు రూ.162.54కోట్లు విడుదల

- **వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు**
- **ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు**
- **రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్ పెన్ పవర్:** వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు.

ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. దనిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

## తుర్కపల్లిలో బొడ్రాయి దుర్గమ్మ బోనాల వేడుకలో పాల్గొన్న ఎండోమెంట్ పాలకవర్గం.



**హైదరాబాద్ పెన్ పవర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని తుర్కపల్లి . గ్రామములో గ్రామ దేవతల కల్యాణంలో. మత్స్యాద్రి వేములకొండ లక్ష్మి నరసింహ స్వామి ఎండోమెంట్ . పాలకవర్గము పాలుగొనడం జరిగింది. గ్రామ దేవతల కళ్యాణంలో ఎండోమెంట్ ధర్మకర్తగా ఎన్నికైన గుండు జగన్మోహన్ రెడ్డికి సన్మానము చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరేష్ రెడ్డి ఈతాప రాములు కందుల శీను . మైసొల్ల వెంకటేశం. అంజయ్య కొడితల కర్ణాకర్ . ఆరూరి వెంకటేశం బండి రవి కేతమ్మ శ్రీను పాల్గొనడం జరిగింది.

# ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఉద్యమిద్దాం..

- రాజ్యాంగ పరిరక్షణ కోసం వేదికయ్యై.. చేయి చేయి కలుపుదాం...
- ఆర్. పి. వి. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు...

ఆదివారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ అలి మాట్లాడారు.. (ఆర్ పి వి) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు... ముందుగా తెలంగాణ రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు.. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు ? లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞతర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలిస్తే వారికి కృతజ్ఞత సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.. అదేవిధంగా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించిన యెడల మహాత్మా గాంధీజీ చూపిన గాందేయవాదంతో ముందుకు సాగుతూ.. సమస్యలను పరిష్కరింప చేసుకుంటూ వెళ్ళడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థకు చెందిన కమిటీలు ప్రతి గ్రామంలో నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయన్నారు.



అనంతరం కూసుమంచి సీఐ సంజీవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప కార్యమని, ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణను రక్షించుకుంటూ.. మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న సయ్యద్ సాదిక్ ఆలికు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు.. శాంతియుత మార్గంలో నిర్వహించే కార్యక్రమాలు సంతోషదాయాకమని ఇతర ఆర్గనైజేషన్లు కూడా రాజ్యాంగ పరిరక్షణ వేదిక నిర్వహించే కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకునే రోజు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈద్గా మైదానంలో మొక్కను నాటారు..ముస్లిం మైనార్టీల ఐక్యతకు నిదర్శనంగా అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశం విజయవంతమైంది.. ఈసమావేశంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఆసిఫ్, అజహరుద్దీన్, లాడెన్ తదితరులు పాల్గొన్నారు..

కూసుమంచి మండల, గ్రామ శాఖల కమిటీల నియామకాల వివరాలు...

కూసుమంచి మండల శాఖ అధ్యక్షులుగా: మహమ్మద్ సాజిద్ పాష కలీం, ప్రధాన కార్యదర్శిగా మౌలానా తల్హా రాషిద్ మస్సూది, కూసుమంచి మండలం గౌరవ సలహాదారులుగా మహమ్మద్ ఆసిఫ్ పాషా, కూసుమంచి గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా ముస్తఫా, ప్రధాన కార్యదర్శిగా: మహమ్మద్ ఏజాస్, పాలేరు గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా షేక్ రఫీ,

ప్రధాన కార్యదర్శిగా: హుస్సేన్ పాషా, నాయకన్ గూడెం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా జహంగీర్ షరీఫ్,

ప్రధాన కార్యదర్శిగా: షేక్ యూసుఫ్, ఈశ్వర్ మాధవరం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ అబ్దుల్ జబ్బర్, ప్రధాన కార్యదర్శి: జాఫర్, రాజుపేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ మీరా, ప్రధాన కార్యదర్శిగా షేక్ బుజ్జే మియా, పెరక సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా: నాగుల్ మీరా, ప్రధాన కార్యదర్శి: అన్వర్ పాషా,

గట్టు సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా: షేక్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి: షేక్ అలీ, చేగుమ్మ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ బాబు, ప్రధాన కార్యదర్శి: షేక్ ఇబ్రహీం,జిజుల్ రావు పేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి: షేక్ మధార్ లకు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..

# అంబేద్కర్ విగ్రహాల నిర్మాణానికై పోలిశెట్టి గూడెంలో పోస్టర్ ఆవిష్కరణ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టి గూడెం గ్రామంలో, మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కై ,అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున జన సమూహమై మహనీయుడు ఆశయ సాధన కోసమై, పేదల ఆశాజ్యోతి బడుగు,బలహీన, వర్గాల పాలిట పెద్ద దిక్సూచిగా, ఉన్నటువంటి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని ఊరు ప్రజలంతా కలిసి తమ ఊర్లో ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నారు, దాని గాను ఈరోజు దిక్సూచిగా ఉన్నటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, లేకున్నట్లయితే పూర్వం మన ధర్మ శాస్త్రంలో ఏ విధంగా అయితే మూతికి ముంత ముడ్డికి తాటాకు కట్టుకొని ,తమ తమ కుల వృత్తులు లో ఉన్న ఎట్టి షాకిరి బాపన రాజులకు చేయాల్సిందే, కాబట్టి అలాంటి చాకిరి నుండి విముక్తి పొంది, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్, హక్కులు, కల్పించడం ద్వారా స్త్రీ పురుష, సమాజానికి అంటరానితనానికి అణిచివేతకు అనేక మార్గాలకు విముక్తి కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈరోజు సూటు బూటు వేసుకుంటున్నమంటే కారణం, నలుగురిలో సగర్వంగా, తల ఎత్తుకొని తిరుగుతున్న మంటే కారణం భారత రాజ్యాంగం, అని ఊరు ప్రజలు వాపోహించారు, కాబట్టి అటువంటి మహనీయుడిని విగ్రహం తమ ఊర్లో పెట్టుకోవడం చాలా ఆనందకరమని అని అన్నారు,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రైట్ ఛాయిస్ వర్కింగ్ పీపుల్స్ అంబేద్కర్ యూత్ కొట్టే ఎంకన్న ,బచ్చలకూరి బాలరాజు, కొట్టే సుధాకర్ ,శ్రీకాంత్ వెంకన్న, నరసయ్య, సురేష్ ,సీతారాములు, లాలు, ఉపేందర్,జానీ, సైదులు, మస్తాన్ ,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**హైదరాబాద్ పెన్ పవర్:**కరకగూడెం మండలం రేగళ్ల గ్రామంలో కొమరం ముత్తయ్య (దొర) సూర్యకాళ (లేటు ) విజయ దంపతుల కుమారుడు రాజేష్ (వెడ్స్) సౌజన్య గార్ల వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలెబోయిన తిరుపతయ్య , యర్ర సురేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటికి నీరా'జనం'

- కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి శ్రీనివాస రెడ్డి పర్యటన
- ఘనస్వాగతం పలికిన అభిమానులు
- పలు శుభకార్యక్రమాలకు హాజరు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నీరా'జనం' పలికారు. కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం గొల్లగూడెంలో జరిగిన బత్తుల నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. పాలేరు నియోజవకర్గంలోని కూసుమంచిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సింహారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధర్మతండాలో గుగులోత్ ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో పసుపులేటి సత్యనారాయణ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండా, కస్నాతండా, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్ఆర్ హోమ్స్ లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కట్టకూరు, ముదిగొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

# పెద్దపల్లి ఎంపీ కీ రాష్ట్ర మంత్రి క్షమాపణ చెప్పాలి

**-మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి యాదగిరి..**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి పెన్ పవర్ మే 18:** రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు క్షమాపణ చెప్పాలని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పేరును ఫ్లెక్సీల్లో చేర్చకుండా అవమానపరిచారన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకృష్ణ పేరును చేర్చకుండా అవమాన పరచడంఅమానుష మన్నారు.ప్రోటోకాల్ ను ఉద్దేశపూర్వకంగానే తుంగలో తొక్కారని విమర్శించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లను సైతం సరస్వతి పుష్కరాలకు ఆహ్వానించకుండా విస్మరించారని పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గం అంటే మంత్రి శ్రీధర్ బాబుకు అంత చులకనై పోయిందని మండిపడ్డారు. ఇందుకు గాను గడ్డం వంశీకృష్ణ కు మంత్రి శ్రీధర్ బాబు నైతిక బాధ్యత వహిస్తూ బేశరతుగా క్షమాపణ చెప్పి తప్పు సరిదిద్దుకోవాలని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు, నియోజక వర్గ అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు లింగాల అమృత, నాయకులు కాదాసి ప్రకాష్, కంది రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు

**బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను పరిశీలించిన తాండూర్ ఎస్సై,N H A I అధికారులు**




**బెల్లంపల్లి పెన్ పవర్ మే 18:**రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (డిఐజి) ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి పర్యవేక్షణలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలైన బ్లాక్ స్పాట్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే నేషనల్ హైవే అథారిటీ అధికారులు అజయ్ సునీల్ తో కలిసి బోయపల్లి నుండి రేపల్లె వాడ వరకు ఉన్న బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటును గురించి, ప్రమాదాల నివారణకు సంబంధించిన వాటి గూర్చి హైవే అధికారులకు తెలిపేందుకు బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను పరిశీలించి వారికి తెలియజేయడం జరిగింది. సంబంధిత హైవే అధికారులు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధన సూచనలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసు శాఖ వారి తరపున విజ్ఞప్తి చేయడం జరుగుతుంది అన్నారు.

# కళ్యాణ లక్ష్మి, శాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి పెన్ పవర్ మే 18:** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ ?63,103,596/- లక్షల రూపాయల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదింటి అమ్మాయి వివాహానికి కుటుంబ సభ్యులు తీవ్రంగా శ్రమిస్తారని, వారికి బాసటగా ఉండడానికి ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, ఎమ్మార్వో జ్యోష్న, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేముల రాజేశ్వరి కి ఘనంగా నివాళులర్పించిన మాల మహానాడు నాయకులు





**బెల్లంపల్లి పెన్ పవర్ మే 18:** తెలంగాణమాల మహానాడు బెల్లంపల్లి పట్టణ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్వేముల గోపాల్ తల్లి వేముల రాజేశ్వరి దశదిన కార్యక్రమంలో పాల్గొనివారి చిత్ర పటానికిపుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించిన మాల మహానాడుమంచిర్యాల జిల్లా అధ్యక్షులుదళితరత్న కుంభాల రాజేష్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు అంగూరి సుభాష్,పట్టణ గౌరవ అధ్యక్షులు సుంకిత సమ్మయ్య,బందేల మురళి,దాసరి ప్రతాప్, పట్టణ ఉపాధ్యక్షులు భూపెల్లి శ్రీధర్,కార్యదర్శి,బట్టల రమేష్,దారా రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ప్రముఖ నటి నుస్రత్ ఫరియా అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ బంగ్లాదేశ్ నటి నుస్రత్ ఫరియా అరెస్ట్ అయ్యారు. హత్యాయత్నం ఆరోపణలపై ఢాకా విమానాశ్రయంలో ఆదివారం (మే 18) పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కాగా, బంగ్లా జాతిపిత షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్ 'ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఎ నేషన్'లో నటి నుస్రత్ ఫరియా కీ రోల్ ప్లే చేసింది. ఈ మూవీలో నుస్రత్ బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా పాత్ర పోషించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇదిలా ఉంటే.. గత ఏడాది జూలైలో షేక్ హసీనా ప్రభుత్వ వ్యతిరేక నిరసనల సందర్భంగా హత్యాయత్నం ఆరోపణలపై దాఖలైన కేసులో నటి ఫరియాపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. ఈ క్రమంలో ఆదివారం (మే 18) ఉదయం థాయిలాండ్‌కు వెళుతుండగా షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద నటి ఫరియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫరియా అరెస్టును బద్ద జోన్‌లోని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ షఫీకుల్ ఇస్లాం ధృవీకరించారు. ఆమెను ఢాకాలోని వతారా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. రేడియో జాకీ, ప్రెజెంటర్‌గా కెరీర్ ప్రారంభించిన ఫరియా నుస్రత్ 2015లో బంగ్లాదేశ్–భారత్ సంయుక్త నిర్మాణ చిత్రం 'ఆషికి: ట్రూ లవ్'లో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. 2023లో దివంగత దర్శకుడు శ్యామ్ బెనెగల్ తెరకెక్కించిన బంగ్లా జాతిపిత షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్ 'ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఎ నేషన్'లో నటి నుస్రత్ ఫరియా బంగ్లా మాజీ పీఎం షేక్ హసీనా పాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించింది.

## పాకిస్తాన్ లో పెరుగుతున్న "ప్రత్యేక" ఉద్యమాలు.. పరేషాన్ లో దాయాది

**హైదరాబాద్ పెన్ పవర్:**దాయాది దేశం పాకిస్తాన్ అన్ని రకాలుగా సతమతమవుతుంది. వేర్పాటు ఉద్యమాలతో ఇబ్బందులు పడుతుంది. భారత్ సింధూ జలాలను నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్న పాక్ కు తాజాగా మరొక ముప్పు ఏర్పడింది. ఇప్పటికే పాకిస్తాన్ లో బలూచిస్తాన్ కోసం ఉద్యమాలు చేస్తుంది. దీర్ఘకాలంగా పోరాటం చేస్తుంది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఇటీవల తమంతట తాము బలూచిస్తాన్ ను ప్రత్యేక దేశంగా ప్రకటించుకుంది. అంతటితో ఆగకుండా తమను ప్రత్యేక దేశంగా గుర్తించాలంటూ బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఐక్యరాజ్యసమితిని ఆశ్రయించింది. పాక్ ఆర్మీపై దాడులకు దిగుతూ నష్టాన్ని చేకూరుస్తున్నారు. గత కొన్నాళ్లుగా పాక్ లో ఈ ఉద్యమంతో ప్రభుత్వం అనేకరకాలుగా ఇబ్బందులు ఏర్పడుతుంది.

**బలూచిస్తాన్ ఏర్పాటు చేయాలని...**

పాక్ ఆర్మీ కూడా స్వదేశంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీతో యుద్ధం చేయలేక అవస్థలు పడుతుంది. పాక్ ఆర్మీ కనిపిస్తే చాలు బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడులకు దిగుతుంది. పాక్ లోని క్వెట్టా, పంజ గుర్, కెచ్ వంటి ప్రాంతాలు మినహాయిస్తే ఎనభైవ శాతం బూచ్ ఫ్రాన్సిస్స్ పై పాక్ ప్రభుత్వానికి

ఇప్పటికే అధికారం లేదు. ఇదిలా కొనసాగుతుంటే తాజాగా పాకిస్తాన్ లోని మరో ప్రాంతం నుంచి తమకు ప్రత్యేక దేశం కావాలన్న డిమాండ్ తో ఉద్యమం మొదలు పెట్టింది. సింధు ప్రావిన్స్ ప్రజలు కూడా రోడ్డెక్కి తమకు ప్రత్యేక దేశం కావాలని నినదిస్తున్నారు. సింధుదేశ్ కావాలంటూ ప్రదర్శనలతో పాటు నిరసనలకు దిగుతున్నారు. 1995 నుంచి ఈ డిమాండ్ ఉన్నా ఇప్పుడు అది తీవ్ర రూపం దాల్చింది. ఇప్పటికే ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రజలు కూడా తమను వేరుగా ప్రకటించుకున్నారు.

# ఒకే హాలు.. ముప్ఫయి మంది.. నిద్రమత్తులో ఉండగానే ఎనిమిది మంది ఊపిరి ఆగింది

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ పాతబస్తీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. పాతబస్తీలో జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. మీర్ చౌక్ లో ఒక భవనంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కొందరికి ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బయటకు రాలేకపోయారు. మొత్తం నాలుగు కుటుంబాలు ఈ మంటల్లో చిక్కుకున్నాయి. చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్ లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో అందరూ నిద్రిస్తున్నారు. తెల్లవారు జామున కావడంతో ఎక్కువ మంది బయటకు రాలేకపోయారు.

**ఒక్కసారిగా మంటలు...**

అయితే ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో హాలులో ఉన్న వారు బయటకు రాలేకపోయారు. గుల్జార్ హౌస్ లోని మొదటి అంతస్తులోని ఒక




హాలులో ముప్ఫయి మంది నిద్రిస్తున్నారు. వీరంతా నాలుగు కుటుంబాలకు చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. అయితే భవనంలోకి రావడానికి, వెళ్లడానికి ఒకే మార్గం ఉండటంతో ప్రమాదం సంభవించిన వెంటనే నిద్రమత్తులో నుంచి లేచి బయటకు రాలేకపోయారు. పొగకు ఊపిరాడక కొందరు మరణించగా, మరికొందరు మాత్రం మంటల్లో సజీవదహన మయ్యారు. అయితే ప్రమాదానికి కారణంపై అగ్నిమాపక సిబ్బంది మాత్రం దీనిపై ఇంకా నిర్ధారణ చేయలేదు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. వీరంతా చార్మినార్ ప్రాంతంలో ముత్యాలను విక్రయించి జీవనం కొనసాగిస్తున్నారు.

**సహాయక చర్యలు...**


మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు. గుల్జార్ హౌస్ లో జరిగిన ఈ ప్రమాదంలో ముప్ఫయి మంది చిక్కుకోగా వారిలో పదహారు మందిని అగ్నిమాపక సిబ్బంది కాపడగలిగారు. మృతులను అభిషేక్ (30), ఆరూషీ జైన్ (17), హర్షాలీ గుప్తా (7) , శీతల్ జైన్ (37), రాజేందర్ (67), సుమత్రా( 65) , మున్నీభాయ్ (72) , సిరాజ్ (2) లుగా గుర్తించారు. గాయపడిన వారిని ఒవైసీ ఆసుపత్రి, మలక్ పేట్ యశోద ఆసుపత్రితో పాటు మరో రెండు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ముత్యాల దుకాణం నిర్వహించే యజమానితో పాటు అందులో పనిచేసే సిబ్బంది, వారి కుటుంబ సభ్యులుకూడా మరణించినట్లు తెలిసింది

# తెలుగు రాష్ట్రాలను వదలని వర్షాలు.. ముందుగానే ఈ ఏడాది రుతుపవనాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలలో అక్కడక్కడ భారీ వర్షాలు నేడు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు నేడు పడే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తారు నుంచి భారీ వర్షాలు పడతాయని చెప్పింది. విజయనగరం,మన్యం, ఏలూరు,పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడతాయని పేర్కొంది. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

**పిడుగులతో కూడిన వర్షం...**

పిడుగులు పడతాయని, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు,భవనాలు వద్ద నిలబడ వద్దంటూ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. శ్రీలంకను తాకిన నైరుతి రుతుపవనాలు టచ్ చేశాయి. రాబోయే రోజుల్లో నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు కదలడానికి అనుకూలంగా ఉన్న




పరిస్థితులున్నాయని తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర కోస్తా మీదుగా సగటున సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని చెప్పింది.

**తెలంగాణలో రెండు రోజులు...**

తెలంగాణలోనూ రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబద్ వాతావరణ శాఖ తెలిపింది. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని, పిడుగులు కూడా పడే అవకాశముందని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగనున్నాయని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఉష్ణోగ్రతలు కొంత తగ్గుతాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు కూడా భారీ వర్షం నమోదయిన ప్రాంతాల్లో అలెర్ట్ గా ఉండాలని సూచించింది.